క్లుప్తంగా

మద్యం స్వాధీనం



టేకుమట్ల: ఎన్నికల ప్రవర్తనా నియమావళికి విరుద్ధంగా కిరాణంలో మద్యం విక్రయిస్తున్నారనే సమాచారంతో మంగళవారం దాడులు నిర్వహించి మద్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా వివరాలను వెల్లడించారు. మండలంలోని గర్మిళ్లపల్లిలో భూపతి భిక్షపతి అనే వ్యక్తి అక్రమంగా మద్యాన్ని విక్రయిస్తున్నారనే సమాచారంతో సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో రూ.4,143 విలువ చేసే మద్యం లభించగా స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు ఎస్సై గట్ల సుధాకర్ తెలిపారు.

చిట్యాల: మండలంలోని నైన్‌పాక గ్రామానికి చెందిన బైరి శంకర్ అనే వ్యక్తి బెల్ట్‌షాప్‌ను నిర్వహిస్తూ మద్యం విక్రయిస్తుండగా మంగళవారం సోదాలు నిర్వహించి రూ.12వేల విలువ చేసే మద్యాన్ని ప ట్టుకుని సీజ్ చేసినట్లు ఎస్సై జంగిళి రమేష్ తెలి పారు. బెల్ట్ షాప్‌లను నిర్వహిస్తూ మద్యాన్ని విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వాహనాల తనిఖీ



టేకుమట్ల: మండలంలోని వెలిశాల శివారులో మంగళవారం పోలీసులు వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి, అనుమానిత వ్యక్తుల సమాచారాన్ని తీసుకుని వదిలిపెట్టారు. అలాగే నంబర్ ప్లేట్లు లేని నాలుగు ద్విచక్ర వాహనాలను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై గట్ల సుధాకర్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఎన్న నేపథ్యంలో వాహనాల్లో మద్యం, నగదు రవాణా చేస్తే సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల కోడ్‌కు అనుగుణంగా ప్రవర్తించాలని, అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట ఏఎస్సై అమరేందర్ రెడ్డి, కానిస్టేబుల్ మహేందర్, టీఎస్ఎస్పీ కానిస్టేబుల్ ఉన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ



మల్హర్: జిల్లా కేంద్రంలో నేడు(బుధవారం) మందకృష్ణ మాదిగ నిర్వహించే విశ్వరూప సన్నాహక సభకు మండలంలోని మాదిగ, మాదిగ ఉపకులాల నాయకులు భారీగా తరలి రావాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేసారపు నరేష్ కోరారు. ఈ మేరకు మండలంలోని తాడిచర్లలో విశ్వరూప సన్నాహక సభ కరపత్రాన్ని మంగళవారం నరేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు. ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి ఇందారపు ప్రభాకర్, రాకేష్, మంథని రాజేందర్, ఇందారపు శ్యామ్, నారమల్ల రంజిత్, సిద్ధు, శేఖర్ పాల్గొన్నారు.

అసాంఘిక శక్తులపై అప్రమత్తంగా ఉండాలి



వెంకటాపురం(కె): అసాంఘిక శక్తులపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై అశోక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సూరవీడు కాలనీలో సీఆర్‌పీఎఫ్ సిబ్బంది సివిల్ పోలీసులతో కలిసి కమ్యూనిటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని అన్నారు. గ్రామంలోని అపరిచిత వ్యక్తులు ఎవరైన వస్తే వారి సమాచారాన్ని పోలీసులుకు అందించాలని అన్నారు. సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామని అన్నారు. గ్రామంలో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ పోలీసులు, సీఆర్‌పిఎఫ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



టేకుమట్ల: ఆయుధ పూజ అనంతరం పోలీసులు



చిట్యాలలో జమ్మి పూజ చేస్తున్న గ్రామస్తులు



మొగుళ్లపల్లి: పోతుగల్లులో..

ఘనంగా దసరా వేడుకలు

కాటారం: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో దసరా వేడుకలను ప్రజలు సోమవారం, మంగళవారం జరుపుకున్నారు. ప్రజలు ఇళ్లలో ప్రత్యేక పూజలు చేశారు. కాటారంలో ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ ఆధ్వర్యంలో రావణవధ, దహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం గ్రామస్తులంతా కలిసి వెళ్లి జమ్మి చెట్టుకు పూజ చేసి జమ్మి ఆకు ఒకరికి ఒకరు ఇచ్చుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై అభినవ్ ఆధ్వర్యంలో ఆయుధపూజ చేశారు. పోలీస్‌స్టేషన్ ఆవరణలో జమ్మి చెట్టుకు పూజ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ రంజిత్‌రావు, ఎస్సై–2 సురేశ్, ట్రైనీ ఎస్సై ప్రసాద్, రావణవధ కార్యక్రమంలో ఎంపీటీసీ జాడి మహేశ్వరీ, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

మల్హర్: విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. కొయ్యూర్ పోలీస్‌స్టేషన్‌లో ఆయుధ పూజ నిర్వహించారు. ఎస్సై వడ్లకొండ నరేష్ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛరణ మధ్య ప్రత్యేక పూజ చేశారు. మండల ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

మొగుళ్లపల్లి: దసరా పండుగ పురస్కరించుకొని మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో దసరా వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలోని పెద్దవాగు వద్ద ఏర్పాటు చేసిన జమ్మిచెట్టు వద్ద, స్థానిక సర్పంచ్ మోటె ధర్మారావు, ఎంపీటీసీ ఎర్రబెల్లి వనితపున్నంచందర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ సంపెల్లి నర్సింగరావు, ఎస్సై శ్రీధర్, ఏఎస్సైలు ప్రకాశ్, రత్నం శమీ పూజ నిర్వహించారు. ఇస్సిపేటలో సర్పంచ్ సునీత, తదితరలు పాల్గొన్నారు. అనంతరం ఒకరికొకరు జమ్మి ఆకును ఇచ్చిపుచ్చుకొని అలయ్ బలయ్ చేసుకున్నారు. పోలీస్‌స్టేషన్‌లో పోలీసులు ఆయుధపూజ నిర్వహించారు.



మొగుళ్లపల్లి: ఇస్సిపేటలో పూజ నిర్వహిస్తున్న ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు

చిట్యాల: మండల కేంద్రంతో పాటు మండలంలోని జూకల్, చల్లగరిగ, జడలపేట, అందుకుతండా తదితర గ్రామాల్లో ప్రజలు దసరా ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన పూజ కార్యక్రమంలో భాగంగా వివిధ కుల సంఘాలకు చెందిన సభ్యులు, సీఐ.వేణు చందర్ పాల్గొని జమ్మి చెట్టుకు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బుర్ర నర్సయ్య, కట్కూరి నరేందర్, బుర్ర సదయ్య, గంగాధారి రాజు, వేణు, మార్కెండయా, రాజయ్య, లక్ష్మయ్య, చింతల రమేష్, ఆకుల హారీష్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల: దసరా పండుగ సందర్భంగా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై గట్ల సుధాకర్ ఆధ్వర్యంలో సోమవారం ఆయుద పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా తుపాకులకు ప్రత్యేక పూజలతో ఆయుధ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ములుగు రూరల్: ములుగు మండలంలోని ఆయా గ్రామాలలో కులమతాలకు అతీతంగా దసరా వేడుకలను నిర్వహించుకున్నారు. ఈ మేరకు సోమవారం సాంప్రదాయబద్ధంగా వేడుకలను గ్రామ దేవత బొడ్రాయి వద్ద నిర్వహించారు. మహ్మద్‌గౌస్‌పల్లిలో అనవాయితీ ప్రకారం ముస్లింలు జెండా ఎత్తి అనంతరం హిందు, ముస్లింలు కలిసి దసరా వేడుకలను నిర్వహించారు. వేడుకల్లో జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించిన అనంతరం జమ్మి పంచుకున్నారు.



మేదరమెట్లలో..



మల్హర్: ఆయుధ పూజ చేస్తున్న ఎస్సై నరేష్



కాటారం: పోలీస్‌స్టేషన్‌లో జమ్మి చెట్టుకు పూజ చేస్తున్న సీఐ, ఎస్సైలు, సిబ్బంది

పథకాలకు ఆకర్షితులై చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న లక్ష్మీనర్సింహారావు

ఏటూరునాగారం: బీఆర్ఎస్ పార్టీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను చూసి ప్రజలు ఆకర్షితులై పార్టీలోకి చేరుతున్నారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో ఆకులవారి ఘనపురం మానస పెల్లి ప్రాంతంలో దాదాపు వంద మంది ప్రజలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి లక్ష్మీనరసింహారావు పాల్గొని కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పది సంవత్సరాలుగా కులాలకు అతీతంగా ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందే విధంగా పథకాలను ప్రవేశపెట్టి ప్రజలందరికీ సమన్యాయం చేస్తోందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బడే నాగజ్యోతిని ప్రజలు అధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. పార్టీ తిరిగి అధికారంలోకి వస్తేనే సంక్షేమ పథకాలు ఉంటాయని ఇతర ఏ పార్టీలు వచ్చిన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని లక్ష్మణ్‌బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గడదాసుసునీల్ కుమార్ పాల్గొన్నారు.

పేదలందరికీ గృహలక్ష్మి పథకాన్ని అందజేస్తాం..

పేదలందరికీ గృహలక్ష్మి పథకాన్ని వర్తించేలా సహకరిస్తానని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు హామీ ఇచ్చారు. మండల కేంద్రంలో ఆయన నివాసంలో మంగళవారం ఆకుల వారి ఘనపురం ప్రాంతం మానసపల్లికి చెందిన 40 మంది మహిళలు లక్ష్మీనర్సింహారావును కలిసి గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలని, దళిత బంధును ఇప్పించాలని వేడుకున్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం 3000 ఇళ్లు మంజూరు చేస్తే ఇంకా చాలామంది పేదలు ఉన్నారని మరో రెండు వేల ఇళ్లను మంజూరు చేపించినట్లు తెలిపారు. రెండో విడతలో అందరికీ ఇళ్లను మంజూరు చేపిస్తానన్నారు. అర్హులను గుర్తించి దళిత బంధు కూడా వచ్చే విధంగా చేస్తానని మహిళలకు హామీ ఇచ్చారు.

ప్రజా శ్రేయస్సు కాంగ్రెస్‌తోనే సాధ్యం



ప్రచారంలో పాల్గొన్న గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లి రూరల్: ప్రజా శ్రేయస్సు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీ పథకాలు తప్పక అమలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం భూపాలపల్లి పట్టణంలోని పలు వార్డుల్లో ప్రజా దీవెన యాత్రను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల్లో ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు పట్టం కట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. భూపాలపల్లిలో బీఆర్ఎస్ పార్టీ గెలిస్తే డబ్బులు గెలిచినట్టు, ఆను గెలిస్తే నియోజకవర్గ ప్రజలు గెలిచినట్లన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిత ప్రకాశ్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు పాల్గొన్నారు.

రేగొండ (కొత్తపల్లిగోరి): కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. కొత్తపల్లిగోరి మండలంలోని సుల్తాన్‌పూర్, వెంకటేశ్వర్లపల్లి గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా సత్యనారాయణరావు వారికి కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారని, ఇప్పటి వరకు ఎన్నికల హామీలను పూర్తిగా విస్మరించి అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని, మరోసారి మోసం చేసేందుకు సిద్ధమయ్యారని అన్నారు. కావున రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రతీ కార్యకర్త పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పత్తి వినోదప్రభాకర్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దూడపాక శంకర్, నాయకులు కాసెట్టి రాజయ్య, తిరుపతి, వెంకటేష్, కుమారస్వామి,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా దుర్గామాత నిమజ్జనం

చిట్యాల: మండల కేంద్రంతో పాటు జూకల్, చల్లగరిగ తదితర గ్రామాల్లో దుర్గామాత ఉత్సవాలు గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. తొమ్మిది రోజుల పాటు దుర్గామాతను దర్శించుకుని భక్తులు పూజలు చేశారు. అనంతరం మంగళవారం ఉత్సవ కమిటీ సంఘ సభ్యులు దుర్గామాతను వీధుల్లో ఊరేగించారు. అనంతరం చలివాగులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మల్హర్: దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని కాపురం గ్రామంలోని దుర్గామాత ఆలయంలో ఏఎమ్మార్ అధినేత మహేశ్వర్‌రెడ్డి దంపతులు సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దుర్గామాత వద్ద ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణాల నడుమ దుర్గామాతకు పూజలు, అభిషేకాలు చేపట్టారు. ఆలయంలో దుర్గామాత శరుణ ఘోషతో భక్తులు, ఉద్యోగులు, కార్మికులు, అధికారులతో మారుమ్రోగింది. కార్మికుల సంక్షేమానికి పూజలు, హోమాలు చేపడుతున్నట్లు ఏఎమ్మార్ అధికారులు వెల్లడించారు. అనంతరం మహాన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్‌రెడ్డి, సీనియర్ జనరల్ మేనేజర్ చంద్రమౌళి, సేఫ్టి అధికారి సురేష్‌బాబు, డీజీఎంలు విశ్వప్రసాద్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

మొగుళ్లపల్లి: మండలంలోని మొగుళ్లపల్లి, ఇస్సిపేట, మేదరమెట్ల, మొట్లపల్లి గ్రామాల్లో సోమవారం దుర్గామాతను వాడవాడల ఊరేగించారు. దసరా ఉత్సవాలను పురస్కరించుకోని దుర్గామాతను ప్రతిష్ఠించి తొమ్మిది రోజుల పాటు భక్తులు పూజలు చేశారు. మొగుళ్లపల్లిలో కోలాటం ఆటపాటలతో భక్తులు దుర్గామాతను ఊరేగింపు చేసి పెద్ద వాగులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోటె ధర్మారావు, ఎంపీటీసీ ఎర్రబెల్లి పున్నంచందర్‌రావు, శివరామకృష్ణ భజన మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్: మండల కేంద్రంలో గర్భగౌరి దేవలయం, శివాజీచౌక్‌లో మంగళవారం ఉద్వాసన పూజలు అనంతరం దుర్గాదేవిని ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీపతిబాపు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు, నిర్వహకులు వడిజ రామకృష్ణ, మోటం వెంకటేశ్వర్లు, పూరోహితులు మదుగుల చంద్రశేకరశర్మ, శివ శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



మొగుళ్లపల్లి: అమ్మవారిని ఊరేగింపు చేస్తున్న భక్తులు

కాటారంలో..

కాటారం: దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో, అయ్యప్ప స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాతలను మంగళవారం నిర్వాహకులు నిమజ్జనం చేశారు. ప్రధాన కూడలిలో శోభయాత్ర చేపట్టి మహిళలు కోలాట నృత్యాలు చేస్తూ దుర్గామతకు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య సంఘం మండల అధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్, సభ్యులు బీరెల్లి అంజయ్య, మద్ది నవీన్, కలికోట శ్రీనివాస్, వాసవి, వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



చిట్యాలలో..



మహదేవపూర్‌లో..



మల్హర్: పూజలు చేస్తున్న మహేశ్వర్‌రెడ్డి దంపతులు

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

మల్హర్: తెలంగాణ గ్రామీణా బ్యాంక్ సేవలను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని టీజీబీ బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మల్లారం గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత, బ్యాంక్ అందిస్తున్న సేవలపై ఎంపీ రూరల్ ఫోక్ ఆర్గనైజేషన్ హైదరాబాద్ కళాజాత వారిచే బ్యాంకు మేనేజర్ మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతుపంట రుణాలు, గోల్డ్ లోన్లు రెన్యూవల్ చేసుకోవాలని ఆయన సూచించారు. ఎస్‌బీఐ లైఫ్, పీఎం జేజేబీవై, పీఎం ఎస్‌బీఐ, ఏపీవై, ఎస్‌బీఐ జనరల్ వంటి ఇన్సురెన్స్‌లు తప్పకుండా చేసుకోవాలని సూచించారు. అలాగే డిజిటల్ లావాదేవీల కోసం మొబైల్ బ్యాంకింగ్ గురించి అవగాహన కల్పించారు. నగదు రహిత లావాదేవీలు సైబర్ మోసలపై కళాజాత సభ్యులు పాటలు, మ్యాజిక్ షో ద్వారా ప్రజలకు అర్థమైనటు వంటి రూపకంగా తెలియజేశారు. గ్రామస్తులు,రైతులు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.



మల్హర్: అవగాహన కల్పిస్తున్న మేనేజర్ శ్రీనివాస్

చిట్యాల: మండలంలోని వెంచరామిలో గ్రామస్తులకు నాబార్డు ఆర్థిక సౌజన్యంతో ఏఫ్ఎల్‌సీ ఎం.ప్రేమ్‌కుమార్, చల్లగరిగ బ్రాంచీ ఏపీజీవీబీ మేనేజర్ బి.మధుసూదన్ మంగళవారం కళాకారులచే సంస్కృతి కార్యక్రమాలు చేపట్టి ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఏపీజీవీబీ అందించే సేవలు, డిపాజిట్స్, గోల్డ్ లోన్స్, వ్యవసాయ, మహిళల రుణాలు, సైబార్ నేరాలు, బీమా పథకాలపై క్షుణ్ణంగా అవగాహన క ల్పించారు. బ్యాంక్ సేవలను ఉపయోగించుకోవాలని తెలిపారు. కోళ్ల ఫామ్, డైయిరీ, గొర్లపెంపకంపై ఆసక్తి కలిగిన వారికి సిబిల్‌స్టోర్ ఆధారంగా రుణాలు ఇవ్వటం జరుగుతుందన్నారు. అలాగే ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక



కన్నాయిగూడెం: మండల పరిధిలోని ఏటూరు, సింగారం గ్రామలకు చెందిన సూమారు 30 మంది కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన కార్యకర్తలు, బీజేపీ మండల నాయకుడు అకుల సత్యనారాయణ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వారిని కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, శ్రీకాంత్, విజయ్, సంతోష్ తదితరులు ఉన్నారు.

‘ఆరు గ్యారంటీ’లపై ప్రచారం

మహాముత్తారం: ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మహాముత్తారం మండలంలోని నల్లగుంటమీనాజీపేట గ్రామంలో మండల వైస్ ఎంపీపీ గంట ఉమాదేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటా తిరుగుతూ ఆరు గ్యారంటీలపై అవగాహన కల్పిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాజగోపాల్, రమేష్, లక్ష్మి, కంకణాల చంద్రమౌళి, పింగిలి మల్లారెడ్డి, మోత్కూరి రవి, గొడిసెల తిరుపతి, మనుకుర్తి ఓదెలు, చిర్ల సతీస్, మూడెత్తుల రాజు, తిప్పని సురేష్, పింగిలి రవి, సిద్దం రాజయ్య, భార్గవ్, మల్లేష్, దేవేందర్, అశోక్, మధూకర్, సమ్మయ్య, సురేష్, సతీష్, శ్రీను, దశరథం తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న నాయకులు

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం

కన్నాయిగూడెం: మండలోని తుపాకులగూడెం గ్రామానికి చెందిన వినయ్ ఇటీవల మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబానికి గ్రామంలోని యువకులు, పెద్దలు, ఉద్యోగస్తులు రూ.38,880 సేకరించి మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు అలం కుమార్ మాట్లాడుతూ.. గ్రామంలో ఇలాంటి సమస్యలు ఎవరికి వచ్చిన ప్రతి ఒక్కరూ సహకరించి ఆదుకోవాలని కోరారు.

మొగుళ్లపల్లి: మండల కేంద్రానికి చెందిన బండారి కొమురయ్య అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని ఎంపీటీసీ ఎర్రబెల్లి వనిత పున్నం చందర్‌రావు మంగళవారం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. బండారి రాజు, సదయ్య, బండారి రామస్వామి, బండారి కొముర‌య్య, బండారి తిరుపతి తదితరులు ఉన్నారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న యువకులు

క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్

నల్లబెల్లి : యువత క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి అన్నారు. మండలంలోని మూడుచెక్కలపల్లిలో బీఆర్ఎస్ యూత్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడోత్సవాలు నిర్వహించగా మంగళవారం పోటీలు ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతుల ప్రదానోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని ప్రదర్శిస్తూ నర్సంపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఫైనల్‌లో మేడపల్లి, బుచ్చిరెడ్డిపల్లి జట్లు తలపడగా మేడపల్లి ప్రథమ స్థానంలో నిలవగా బుచ్చిరెడ్డిపల్లి ద్వితీయ స్థానంలో నిలిచిందని, మూడుచెక్కలపల్లి తృతీయస్థానంలో నిలిచినట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఊడుగుల ప్రవీణ్ గౌడ్, పాలెపు రాజేశ్వర్ రావు, చెట్టుపల్లి మురళీధర్, నాయకులు గందె శ్రీనివాస్ గుప్తా, కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, కొత్తపల్లి కోటిలింగాచారి, నూనవత్ వెంకన్న, నూటెంకి సూరయ్య ఉన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
జయశంకర్ భూపాలపల్లి : 9951602872
Office mail : wglsakshiadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
ఎ. మహేష్ (S.R) : 9505555291
కె. సుధాకర్ (ACO) : 9177258410